


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 9 ఫిబ్రవరి 2025 | 8 పేజీలు





# పల్లెల్లో ఇక "పంచాయతీ" లొల్లి..!

- నేతల ప్రసన్నం కోసం గ్రామీణ లీడర్ల పాట్లు.
- నూతన రాజకీయ ఒరవడికి కాంగ్రెస్ నాంది.
- కుల గణన ఆధారంగా రిజర్వేషన్..?
- హామీ నిలబెట్టుకున్న కాంగ్రెస్ సర్కారు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పల్లెల్లో ఇక పంచాయతీ ఎన్నికల వేడి మొదలు కానుంది.. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల జాతరకు తెర లేపే అవకాశం ఉండడంతో గ్రామీణ స్థాయిలో అవకాశం కోసం ఎదురుచూస్తున్న లీడర్లంతా నేతల ప్రసన్నం కోసం పాట్లు పడే పరిస్థితి కనిపిస్తోంది. సాధారణ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం కుల గణన ను పూర్తిచేసి.. దాని ఆధారంగానే రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధపడనుండడం రాజకీయాల్లో నూతన ఒరవడికి నాంది పలికింది..

2లో..



## బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడం
# హిందూ సమాజానికి పెను ప్రమాదం

- బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడం హిందూ సమాజానికి పెను ప్రమాదం
- కుల గణనలో బీసీల జనాభాను తగ్గించడం పెద్ద కుట్ర
- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఎమ్మెల్సీ మ్యాచ్ ఫిక్సింగ్ నడుస్తోంది
- కాంగ్రెస్ కు ఢిల్లీ ప్రజలు 'గాడిద గుడ్డు' ఇచ్చారు
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడం వెనుక పెద్ద కుట్ర ఉందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని రాంనగర్ చౌరస్తా నుండి గీతాభవన్ చౌరస్తా వరకు "పట్టభద్రుల సంకల్ప యాత్ర" నిర్వహించారు. ఈ యాత్రకు భారీ ఎత్తున యువకులు, ఉద్యోగులు, బీజేపీ కార్యకర్తలు (మిగతా 2లో)





## అంగరంగ వైభవంగా
# శ్రీ మత్స్యగిరింద్రస్వామి భూదేవి, లీలాదేవిల కల్యాణోత్సవం

- కళ్యాణం కోసం భారీగా భక్తులు

**సూర్య, హుజురాబాద్/శంకరపట్నం**

వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య,ఆశేష భక్తజనం నడుమ శనివారం శంకరపట్నం మండలం కొత్తగట్టుగుట్టపై శ్రీ మత్స్య గిరింద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ మత్స్య గిరింద్ర స్వామి భూదేవి లీలాదేవిలా కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ మత్స్య గిరింద్ర స్వామి కళ్యాణోత్సవం ఆనవాయితీ ప్రకారం హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం పోతిరెడ్డి పేట కు చెందిన వంశీకులు, విడపు రాజు దంపతులు, కుటుంబ సభ్యులు స్వామి తరఫున (మిగతా 2లో)





# పల్లెల్లో ఇక "పంచాయతీ" లొల్లి..!

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

**- చారిత్రాత్మక నిర్ణయంగా కుల గణన.**

దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సమగ్ర కుటుంబ సర్వే కుల గణన ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసి ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం చెప్పడమే కాదు చేసి చూపిస్తామని నిరూపించుకుంది.. రాష్ట్ర మంత్రివర్గం కుల గణన సర్వేను ఆమోదించి రాజకీయ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని దశాబ్దాల కాలంగా చేస్తున్న బీసీల పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం స్థానిక సంస్థల్లో అవకాశం కల్పిస్తామని ప్రకటించి రాష్ట్ర రాజకీయాల్లో చరిత్ర సృష్టించింది. పార్టీలలోని బీసీలంతా ఐక్యరాగంతో ఉద్యమిస్తున్న తరుణంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో బిసి డిక్లరేషన్ తో కుల గణన చేసి తీరుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంది. దేశంలోనే 1931లో కుల గణన నిర్వహించగా, అప్పటినుండి ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో కుల గణన చేయలేదు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాట నిలబెట్టుకొని ఏ రాష్ట్రంలో లేని విధంగా నూతన ఒరవడి సృష్టించింది.

**- 56 శాతంగా బీసీల గుర్తింపు.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ కుల గణన ఆర్థిక సర్వే నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే ప్రకారం రాష్ట్రంలో 56.33 శాతం బీసీలున్నట్లు తేల్చి చెప్పారు. 2014లో బీసీ జనాభా 51శాతం ఉండగా సమగ్ర కుటుంబ కులగనన సర్వే ప్రకారం బీసీలు 46.25 శాతం ఉండగా మైనార్టీ బీసీలు 10.08 అంతా కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా 56.33 శాతం ఉన్నట్లు కుల గణన సర్వే నివేదిక తేల్చి చెప్పింది. జనాభాలో సగానికి పైగా బీసీలే ఉండడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం కల్పిస్తామని, దీనిని స్థానిక సమరంలో అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. దీంతో రాష్ట్రంలోని అన్ని పార్టీలు సైతం బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించకపోతే ఎన్నికల్లో నష్టపోయే ప్రమాదం ఉంది. చట్ట ప్రకారంగా కేటాయించాలంటే రాజ్యాంగ సవరణ జరగాలి అందుకు పార్టీ పరంగా కేటాయించేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది ప్రతిపక్ష పార్టీలు ఏ మేరకు పార్టీ పరంగా బీసీలకు సీట్లు కేటాయిస్తారో రేపు జరగబోయే ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే.

**- పల్లెల్లో మొదలైన పంచాయతీ లొల్లి.**

గ్రామపంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ ,జెడ్పిటిసి ఎన్నికలను త్వరితగతిన నిర్వహించేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎల్పీ సమావేశంలో దిశా నిర్దేశం చేయడంతో గ్రామాల్లో అప్పుడే ప్రచారాన్ని మొదలుపెట్టారు. తెలంగాణ రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలు ఉండగా, అందులో పెద్దపల్లి జిల్లాలో 266 గ్రామ పంచాయతీలున్నాయి. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో 24 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటన్నింటికీ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించనున్నది రాష్ట్రంలో 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో పోటీ చేసే వారి సంఖ్య పెరిగిపోతుంది. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావడంతో పల్లె ప్రాంతాల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

**- ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలకు తీవ్ర పోటీ.**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పీటీసీల టికెట్ కోసం తీవ్ర పోటీ ఏర్పడనుంది. జిల్లాలో జెడ్పిటిసిలు 13, ఎంపీటీసీలు 140 ఉండగా స్థానిక కార్యకర్తలు నాయకుల ప్రసన్నం కోసం పాట్లు పడుతున్నారు. ఎంపీటీసీలు ఎక్కువగా ఉండడంతో పాటు పార్టీ గుర్తు పై పోటీ చేస్తే కలసి వస్తుందని నాయకులు పోటీ చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి. అన్ని రాజకీయ పార్టీలు పోటీకి సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. కాగా స్థానిక సంస్థల ఎన్నికలు అధికార పార్టీ మంత్రులకు ఎమ్మెల్యేలకు తలనొప్పిగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎంతో కాలంగా పార్టీ కోసం పని చేసిన నాయకులు పోటీ కోసం తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తుండగా, ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు సైతం పోటీకి ప్రయత్నాలు సాగిస్తున్నారు.

**- అధికార పార్టీకి తల నొప్పిగా గ్రూపులు.**

అధికార పార్టీ నాయకులకు అభ్యర్థుల ఎంపిక తలనొప్పిగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎవరికి వారే గ్రూపులుగా విడిపోయి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే ఆశావాహుల సంఖ్య పెరిగిపోతుందని పలువురు అభిప్రాయపడు తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడం తమకు అనుకూలంగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు తమకు అనుకూలంగా ఉంటాయని టీఆర్ఎస్, బిజెపి ఇతర పార్టీలు అభిప్రాయపడుతున్నాయి.



## అంగరంగ వైభవంగా శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి భూదేవి, లీలాదేవిల కల్యాణోత్సవం

**(మొదటి పేజీ తరువాయి)**

హాజరయ్యారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది సాంప్రదాయ%శీ% ప్రకారం ఎదురుకోళ్లు వేద పండితులు జరిపారు. గుట్టపైన గల కళ్యాణ మంట పంలో ఆశేష భక్తజనం నడుమ శ్రీ మత్స్య గిరింద స్వామి భూదేవి లీలాదేవిల ఉత్సవ విగ్రహాలకు కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణానికి తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ పట్టణం నుండి, వివిధ జిల్లాల నుండి, ఇతర రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ ,మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి స్వామివారి భక్తులు హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. కోరిన కోరికలు తీర్చి కొంగు బంగారమై భక్తుల ఇళ్లలో వెలిసే శ్రీ మత్స్య గిరింద్ర స్వామి బ్రహ్మోత్సవాలు కళ్యాణముతో ప్రారంభమై, ఈ నెల 19వ తేదీ వరకు అంగరంగ వైభవంగా దేవాదాయ, ధర్మాదాయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 24 నాలుగు గంటల బసౌకర్యాన్ని కల్పించింది. కరీంనగర్ పట్టణం నుండి 25 కిలోమీటర్ల దూరం, హనుమకొండ నుండి 35 కిలోమీటర్ల దూరం. జాతీయ రహదారి పక్కనే గుట్ట వద్ద బస్టాప్ ను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయుటకు ఆలయ చైర్మన్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, ఉద్యోగులు నిరంతరం గుట్టపైన పర్యవేక్షణ కొనసాగుతుంది. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అఘాయిత్యాలు జరగకుండా హుజూరాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ గౌడ్, కేశవపట్నం ఎస్ ఐ కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, కొత్తగట్టు గ్రామ శాఖ అధ్యక్షులు టి తిరుపతి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడం

## హిందూ సమాజానికి పెను ప్రమాదం

**(మొదటి పేజీ తరువాయి)**

తరలివచ్చారు. ఈ యాత్రకు బండి సంజయ్ తోపాటు మెదక్, ఆదిలాబాద్ ఎంపీలు రఘునందన్ రావు, గోడ ం నగేశ్, ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకరమణారెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, రామారావు పటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, ఉమ్మడి మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్-కరీంనగర్ పట్ట భద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల బీజేపీ అభ్య ర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య, జిల్లా అధ్యక్షులు గంగడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు తదిత రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ మేనిఫెస్టోను బండి సంజయ్ ఆవిష్క రించారు. అనంతరం ప బండి సంజయ్ మాట్లాడుతూ బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడంవల్ల భవిష్యత్తులో తెలంగాణలోని బీసీలో పోటీ చేసే స్థానాల్లో హిందూ సమాజం గెలిచే పరిస్థితి ఉండబోదని హెచ్చరించారు. గతంలో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శమన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 4 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంతో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీలు గెలవాల్సిన స్థానాల్లో ముస్లింలు గెలిచారన్నారు. "ఒకవైపు కుల గణన సర్వే లో బీసీల జనాభా శాతాన్ని తగ్గించి దెబ్బతీ స్తున్నారు. ఇంకోవైపు బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి యావత్ హిందూ సమాజాన్నే దెబ్బతీసే ఘోరమైన కుట్ర జరుగుతోంది. ఇంత అన్యాయం జరుగుతుంటే బీసీ సంఘాలు ఎందుకు స్పందించడం లేదు? వాళ్ల నోళ్లు ఎందుకు మూతపడ్డాయి?"అని మండిపడ్డారు. మేధావులు, పట్టభద్రులు ఈ విషయంలో మౌనంగా ఉండటం సమాజానికే అరిష్టమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణ పాఠం చెప్పాలంటే బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. మోసకారి కాంగ్రెస్ కు ఢిల్లీ




ప్రజలు గాడిద గుడ్డును బహుమతిగా ఇచ్చి తగిన బుద్ధి చెప్పారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ కు ఏం మిగిలింది...ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ కు ఇచ్చింది గాడిద గుడ్డు. ఇక్కడ కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చేది గాడిద గుడ్డే అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓట్లేస్తే మీ ప్రమోషన్ల గురించి, డీఏల గురించి, నిరుద్యోగుల సమస్యలపై మాట్లాడే వారుండరు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ దే. ఫీజు రీయంబర్స్ మెంట్ అందక లక్షలాది మంది డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులు అల్లాడుతున్నరు. కాలేజీల యాజమాన్యాలు నష్టపోయి కాలేజీలు మూసుకునే దుస్థితి ఏర్పడింది. డబ్బులిస్తామని టోకెన్లు ఇచ్చి కూడా నయాపైసా చెల్లించకుండా విద్యార్థుల, కాలేజీల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. ఓటు హక్కు లేని రైతులు, మహిళలు కూడా కాంగ్రెస్ ను ఓడించి బీజేపీని గెలిపించాలని కోరుకుంటున్నారు అని అన్నారు. నిరుద్యోగ సమస్యపై గల్లీగల్లీలో పోరాడింది బీజేపీ. పీఆర్సీ కోసం ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన కొట్లాడింది బీజేపీనే. కానీ పొరపాటున గత ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేయడంతో గాడిద గుడ్డు తప్ప మీకేం మిగిలింది. కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలంటే మీ అమూల్యమైన ఓటును బీజేపీ అభ్యర్థులకు ఓటేయాలి అని కోరారు.

## పట్టభద్రుల సంకల్ప యాత్రకు తరలి వెళ్లిన నాయకులు

**సూర్య - మానకొండూర్ :**



కరీంనగర్‌లో పట్టభద్రుల సంకల్ప యాత్రకు భారీ సంఖ్యలో తరలిరావాలంటూ బీజేపీ పిలుపు మేరకు ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి గొంతును బలపరిచేందుకు మానకొండూర్ మండల బిజెపి అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో మండలం నుంచి శనివారం నాయకులు తరలి వెళ్లారు. అనంతరం కంది రాజి రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి పట్టభద్రుల సంకల్ప యాత్రను విజయవంతం చేయడానికి మానకొండూర్ బిజెపి నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్తున్నట్లు తెలిపారు.మన హక్కుల సాధన కోసం మన శక్తిని ప్రదర్శించేందుకు బిజెపి అభ్యర్థిని బలపర చాలన్నారు.విజయమే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి పట్టభద్రుల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుందన్నారు. అన్ని వర్గాల పట్టభద్రుల మద్దతు కూడగడుతు ఆయన చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు కూడా అంజిరెడ్డి విజయాన్ని సులువు చేస్తాయని చెప్పారు. ఢిల్లీలో ఏ విధంగానైతే బిజెపి పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీపై విజయకేతనం ఎగరవేసిందో అదే రీతిలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయకేతనం ఎగిరేస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్,బీజేపీ నాయకులు నందగిరి బలరాం, మీసా రమణయ్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు..

## మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా లావణ్య

**సూర్య, హుజురాబాద్**

మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా హుజురాబాద్ పట్టణానికి చెందిన లంకదాసరి లావణ్య ను నియమించినట్లు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు రానున్న రోజుల్లో మున్సిపల్ ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేలా కృషి చేస్తామని అన్నారు. తన నియామకానికి సహకరించిన బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ అధ్య క్షులు మాన కొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.



# పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**
**- వంటగది, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి**
**- చిన్న బోనాల సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయం తనిఖీ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉపాధ్యాయులను ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల లోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వసతి గృహం ఆవరణను పరిశీలించారు.అక్కడి నుంచి కిచెన్, స్టోర్ రూంకు వెళ్లి సరుకుల నాణ్యత, ఆహార పదార్థాలను పరిశీలించి, పలు సూచనలు



చేశారు. అనంతరం తరగతి గదుల్లో విద్యార్థులు చదువుతుండగా, వెళ్లి పరిశీలించారు. సిలబస్ ఎక్కడి వరకు పూర్తి అయిందని ప్రిన్సిపాల్‌ను ఆరా తీశారు. ఇప్పటికే పూర్తి అయిందని, ప్రస్తుతం రివిజన్ చేయిస్తున్నామని కలెక్టర్ దృష్టికి ప్రిన్సిపాల్ థెరిసా తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపేలా సిద్ధం చేయాలని, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హాస్టల్ ఉపాధ్యాయినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో గీత కార్మికుడు మృతి

**సూర్య కోనరావుపేట**

కల్లు గీసేందుకు వెళ్లి ఓ గీత కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి లో జరిగింది. పోలీసులు,బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని నిమ్మపల్లి గ్రామానికి చెందిన దొంతరవేణి రాజారాం (72) కులవృత్తిలో భాగంగా కల్లు గీస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రాజారాం రోజు మాదిరిగానే శుక్రవారం సాయంత్రం కళ్ళు గీసేందుకు గ్రామ శివారులోని తాటి చెట్లను ఎక్కేందుకు వెళ్లాడు.రాత్రి ఎనిమిది దాటిన ఇంటికి రాకపోయేసరికి రాజారాం కుమారుడు సాయికృష్ణ స్నేహితులతో కలిసి వెతికేందుకు వెళ్ళగా ,గ్రామ శివారులోని వాగు ఒడ్డుకు రాజారాం బైక్ నిలిపి ఉంది.పక్కనే బొప్పన బుచ్చయ్య పొలంలోని తాటి చెట్టుకు మోకు వేసి ఉండగా



కొంత దూరంలో పొలం ఒడ్డు పైన ముస్తాదు, గుయ్యి,సెల్ ఫోన్ పెట్టి ఉండగా ఒడ్డు కింద రాజారాం బోర్లా పడి ఉన్నాడు. దీంతో సాయికృష్ణ రాజారాం ను లేపి చూడగా స్పృహ కోల్పోయి ముక్కులో నుండి రక్త స్రావమై ఉండగా వెంటనే రాజారాంను అంబులెన్స్‌లో సిరిసిల్ల ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలిపారు.అయితే రాజారాం ఒడ్డు జారి కింద పడి మృతిచెందాడా? లేక అనారోగ్యం వలన మృతి చెందాడా? మరే ఇతర కారణాలతో మృతి చెందాడా?అని గ్రామస్తులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, డెడ్ బాడీ ని పోస్ట్ మార్టం చేయించి పంచనామా నిర్వహించారు.మృతుని కుమారుడు సాయికృష్ణ తన తండ్రి అనారోగ్యంతో మృతి చెంది ఉంటాడని భావిస్తున్నట్లు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. మృతునికి భార్య వసంత ఇద్దరు కుమారులు రాజశేఖర్, సాయికృష్ణలు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# టీయుడబ్ల్యుజెహెచ్-143 మహాసభను విజయవంతం చేయండి

**- రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ**

**సూర్య వేములవాడ**



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టి యు డబ్ల్యు జె హెచ్ 143 మూడు జిల్లాల మహాసభను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ లు పిలుపునిచ్చారు. ఈనెల 9న వేములవాడ పట్టణంలోని మహాదేవ్ కళ్యాణ మండపంలో మహాసభను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మహాసభకు సంబంధించి ఆదివారం ఆహా హెూటల్ మీటింగ్ హాల్లో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు చెందిన జర్నలిస్టులు మహాసభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. మహాసభకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కొలిపాక నర్సయ్య, పాశం భాస్కర్ రెడ్డి, కొత్వాల్ శ్రీనివాస్, మహమ్మద్ అజీమ్, కమలాకర్, షేక్ రియాజ్, దేవరాజు, దుర్గం పరశురాం, అబ్బగోని రవీందర్, ప్రవీణ్, సయ్యద్ ఫహద్ పాషా, కోడం గంగాధర్, ముషాహిద్, ఇమ్రాన్, షబ్బీర్, జునైద్, జబ్బర్, నాగరాజు, గంగాధర్‌లతోపాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# క్రాస్ రెగ్యులెటర్ నుండి వరద కాలువ లింక్ కెనాల్ ద్వారా నీటి విడుదల

**సూర్య బోయినపల్లి**



మండలం జగ్గారావుపల్లి గ్రామ రైతులు పంట పొలాలకు వరదవెల్లి క్రాస్ రెగ్యులెటర్ నుండి వరద కాలువ లింక్ కెనాల్ ద్వారా నీళ్లు కావాలని రైతులు ఎమ్మెల్యేను కోరారు. తక్షణమే స్పందించి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి నీళ్లను విడుదల చేపించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. రైతులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# వీర్నపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి మృతి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రానికి చెందిన ఒక వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన పోతారం లింబాద్రి(40) అనే వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. శుక్రవారం రాత్రి తీవ్ర అస్వస్థకు గురై హైదరాబాద్లోని గాంధీ ఆసుపత్రిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య బోయినపల్లి**

మండలంలోని అనంతపల్లి గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకున్న పోలీసులు. వేములవాడ మండల పరిధిలో ఇసుక రవాణాకు పర్మిషన్ తీసుకొని పర్మిషన్ టైం అయిపోయిన తర్వాత అక్రమంగా బోయిన్పల్లి మండలం అనంతపల్లి గ్రామానికి ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్ డ్రైవర్ సుల్తాన్ ఈశ్వర్ పై ట్రాక్టర్ ఓనర్ మొగిలి సాయి ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

# ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

**- కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్య రంగానికి పెద్దపీట వేస్తుంది**
**- కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెడతనపల్లి చంద్రమౌళి**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో సయ్యద్ మోమిన్ అనే వ్యక్తికి రూ.25 వేల సీఎం సహాయ నిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెడతనపల్లి చంద్రమౌళి అధ్వర్యంలో శనివారం నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు పెడతనపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షులు బొంగు తిరుపతి యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రవీందర్, మండల కో ఆర్డినేటర్ శ్రీనివాస్, మండల నాయకులు జోగుల కాంతయ్య పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

**సూర్య బోయినపల్లి**



మండలం కోరంలొని శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం గ్రామంలో నిర్వహించే శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఉత్సవం సందర్భంగా శనివారం మాజీ ఎమ్మెల్సీ చెన్నడి సుధాక రావు, కోరెం సింగల్ విండో చైర్మన్ తీపిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ మమత సుజన్ రెడ్డి,నిర్వాహకులు కొమ్ముల ఆనందరెడ్డి, బిజెపి నాయకుడు క్యాతం తిరుపతి రెడ్డి, సింగిల్ విండో డైరక్టర్స్ పులి హన్మాండ్లు,డి. వెంకటరెడ్డి, స్వామి రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# బీజేపీ నూతన కార్యవర్గ సభ్యునికి సన్మానం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం జోగా పూర్ గ్రామంలో చందుర్తి మండల బీజేపీ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన అయోధ్య పర్శరాములు. వారికి జోగాపుర్ బిజెపి సీనియర్ నాయకులు శనివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయోధ్య పర్శరాము లు మాట్లాడుతూ,భారతీయ జనతా పార్టీని చందుర్తి మండలంలోని అన్ని గ్రామాల్లో భలోపేతం చేస్తానని, నా వంతుగా పార్టీ సూచనలు పాటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాకల ఎల్లయ్య,నాగం పర్శరాములు,ప్రవీణ్, చంద్రయ్య,గొల్లపెల్లి వంశీ,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి శ్రేణుల సంబరాలు

**సూర్య గంభీరావుపేట**



దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయాన్ని సాధించడంతో మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు శనివారం తెలంగాణ స్థూపం వద్ద టపాసులు పేల్చి మిఠాయిలు పంపిణి చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు సంతోష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు దేవేందర్ గౌడ్, నర్సింలు, సీనియర్ నాయకులు రాజు గౌడ్, బుచ్చిబాబు, బట్టు రాజు, మహేష్ యాదవ్, కొక్కు దేవేందర్ యాదవ్, ఎస్టి మచ్చ అధ్యక్షులు భాస్కర్ నాయక్, దేవేందర్ నాయక్, నరేష్, బాలయ్య, సూర్య తదితరులు పాల్గొన్నారు.





# కోలిండియా మాదిరిగా సింగరేణిలో అధికారులకు పి.ఆర్.పి చెల్లించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కోలిండియా మాదిరిగా సింగరేణి సంస్థలో అధికారులకు పి.ఆర్.పి 2022-23వ సంవత్సరానికి చెల్లించాలని సంస్థ వ్యాప్తంగా అన్ని డివిజన్ లలో సింగరేణి కోల్ మైన్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరపున జీఎంలకు వినతి పత్రాలు అందచేశారు. తేదీ 25.11.2024 న అధికారుల సంఘం తో జరిగిన నిర్మాణాత్మక సమావేశములో యాజమాన్యం దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి వెంటనే తగు ఆదేశాలు జారీ చేయాలని, సింగరేణి సంస్థ భవిష్యత్తు పురోభివృద్ధికి మరియు ఈ ఆర్థిక సంవత్సరం ఉత్పత్తి లక్ష్య సాధనకు నిర్దేశకత్వం చేసే అతి ముఖ్యమైన ఫంక్షనల్ డైరెక్టర్స్ విషయంలో కొనసాగుతున్న అనిశ్చిత స్థితి తొలిగేలా న్యాయమైన నిర్ణయం తీసుకొని సంస్థ పురోభివృద్ధికి మరియు సంస్థ పట్ల నిబద్ధతతో నిజాయితీగా పనిచేసే అధికారులకు భరోసా ఇస్తూ లక్ష్య సాధన దిశగా పూర్తిస్థాయిలో పని చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని



కోరారు. ఆర్జీ-1 డివిజన్‌లో జీఎం డి.లలిత్ కుమార్, ఆర్జీ-2 డివిజన్‌లో జీఎం బండి వెంకటయ్య, ఆర్జీ-3 డివిజన్‌లో నరేంద్ర సుధాకర రావు, ఏపిఎ డివిజన్ లో కొప్పుల వెంకటేశ్వర్లు, మందమర్రి లో జీఎం దేవేందర్, బెల్లంపల్లిలో జీఎం మునిగంటి శ్రీనివాస్, భూపాలపల్లి డివిజన్‌లో జీఎం రాజేశ్వర్ రెడ్డి, శ్రీరాంపూర్ లో ఎల్.వి.సూర్యనారాయణ, మణుగూరు లో జీఎం దుర్గం రాంచందర్ కు, ఇతర డివిజన్ల జీఎంలకు వినతి పత్రాలు అందచేశారు. మందమర్రి లో జరిగిన కార్యాలయంలో సిఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, సిఎంఓఏఐ కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షుడు-2 డి.నాగవర్ధన్, జాయింట్ సెక్రటరీ-I ఆర్.నరేష్, జాయింట్ సెక్రటరీ-2 కె.రవి, జాయింట్ ట్రెజరర్ ఏం.సంతోష్, ఆర్జీ-2 డివిజన్ లో జరిగిన కార్యక్రమంలో పి.నరసింహులు (జనరల్ సెక్రటరీ, ఎస్సీసీఎల్ బ్రాంచ్), ఏరియా ప్రెసిడెంట్ ఎస్.మధుసూదన్, సెక్రటరీ చంద్రశేఖర్, నాయకులు నరేష్, జనార్ధన్, రామకృష్ణ, సుగుణాకర్, నితిన్, సంజీవ్, ఆర్జీ-1 డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో అధికారుల సంఘం సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్, ఏరియా ప్రెసిడెంట్ బి.మల్లేష్, ఏరియా సెక్రటరీ మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ పెరుమల్ల శ్రీనివాస్, డాక్టర్ విష్ణు, సెక్రటరీ అంజయ్య, ట్రెజరర్ క్రాంతి, ఆర్జీ-3 డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రెసిడెంట్ చి.వెంకటరమణ, వైస్ ప్రెసిడెంట్-1 కె.శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్-2 టి.నాగేశ్వరరావు, సెక్రటరీ శ్రీనివాస్ రావు, జాయింట్ సెక్రటరీ-1 కె.సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ-2 రమేష్, కోశాధికారి జి.శ్రావణ్ కుమార్, జాయింట్ ట్రెజరర్ పి.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**





కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, మార్కెట్ చెర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎం డి మునీర్, మాజి సర్పంచులు మదాసి సతీష్ ,ఓరుగంటి కొమురయ్య గౌడ్, పనాస మల్లయ్య, తులా మనోహర్ రావు, అరెల్లి రమేష్,మాజి ఎంపీటీసీలు బంగారు రమేష్, మొగిలి సదానందం, నాయకులు సబ్బని రాజమల్లు, అల్లం దేవేందర్, జిన్నా రామచంద్రారెడ్డి ,మైనార్టీ సెల్ రహీమ్, చీర ఒదెలు, బేతి రాజు, తాండ్ర సురేష్, రానవేన క్రాంతి, బూర్ల రవి, నక్కల కొమురయ్య, నాగుల నారాయణ, అనవేన సంతోష్, మల్లక్క, గీస రాజయ్య, చిక్కుల సాంబయ్య,రాజ్ కుమార్,కళావేనా రాజయ్య, కాసాగోని కొంరెల్లి, అనవేన రవి, నక్కల కొంరెల్లి, గోపగోని శ్రీకాంత్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లవి పాఠశాలలో స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

నేడు పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి పల్లవి మోడల్ స్కూల్ లో స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభిస్తున్నట్లు కరస్పాండెంట్ శోభారాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో స్కేటింగ్, బాస్కెట్ బాల్, ఆర్చరీ, జావెలిన్ త్రో, అథ్లెటిక్స్, వాలీ బాల్, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ ఆటలపై ప్రతీ ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10:30 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మిగతా వివరాలకు 9849122772, 9676387766, 9676037766 నెంబర్లలో సంప్రదించాలని లేదా నేరుగా పాఠశాలలో కూడా సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు.

## అడ్రియాల గనిని పరిశీలించిన మంథని కోర్టు జడ్జి స్వాతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఏపిఎ డివిజన్ పరిధిలోని అడ్రియాల గనిని మంథని కోర్టు జడ్జి స్వాతి సందర్శించారు. జడ్జి స్వాతి కి ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వర్ రావు పుష్ప గుచ్ఛంతో సాదరంగా ఆహ్వానం పలికారు. అలాగే వారికి అడ్రియాల లాంగ్ వాల్ మైన్ యొక్క విశిష్టత మరియు మైన్ యొక్క పనితీరును వివరించటం జరిగింది. తదనంతరం అడ్రియాల గనిలోని అండర్ గ్రౌండ్‌లో లాంగ్ వాల్ యంత్రాల పనితీరును సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు ఆర్.యాదయ్య, ఆర్జీ-3 సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ పోస్ట్ ఎంపికకు జీఎంలు సిద్ధం

**- మెడికల్ చేయించుకున్న జీఎంలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో డైరెక్టర్ పోస్ట్ ఎంపికకు రంగం సిద్ధమైంది. సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్), డైరెక్టర్ (పీపీ) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గత నాలుగు నెలలుగా డైరెక్టర్ ఆపరేషన్ పోస్ట్ ఖాళీగా ఉండగా, దీనికి ఇంచార్జ్ గా (ఈఅండ్ఎం) డైరెక్టర్ డి.సత్యనారాయణ రావుకు అదనపు బాధ్యతలు అప్పగించారు. డైరెక్టర్(పీపీ) జీ. వెంకటేశ్వర్ రెడ్డి కి అదనంగా డైరెక్టర్ (పా) పోస్ట్ అప్పగించారు. ఈ క్రమంలో డైరెక్టర్ (పీపీ) జి.వెంకటేశ్వర్ రెడ్డి కి జనవరి 31 తో పదవి కాలం ముగిసింది. జీఎం పదవి జూలై 31 వరకు ఉంది. ఆయన ఇప్పటికే పదవికి రాజీనామా చేసి సీ&ఎండీ నునవత్ బలరాంకు అందించారు. ఆయన పదవి మరో ఆరు నెలలు పెరిగితే ఇక్కడే ఉండే అవకాశం ఉంది. లేకపోతే సంస్థను వదిలి వెళ్లి పోయే అవకాశం ఉంది. ఈ క్రమంలో జీఎంలు దుర్గం రామచందర్ (మణుగూరు), ఎల్.వి. సూర్యనారాయణ (శ్రీరాంపూర్), కొప్పుల వెంకటేశ్వర్లు (అడ్రియాల),జీ. దేవేందర్(మందమర్రి), సాయిబాబా(పీపీ), తివారి ని మెడికల్ చేయించుకొని ఇంటర్వ్యూలకు సిద్ధంగా ఉండాలని హైదరాబాద్ హెడ్ ఆఫీస్ నుండి ఫోన్ ద్వారా తెలియజేశారు.ఈ క్రమంలో జీఎంలందరూ మెడికల్ చేయించుకొని ఇంటర్వ్యూలకు సిద్ధమయ్యారు. రెండు డైరెక్టర్ పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారా! ఒక్క డైరెక్టర్ పోస్ట్ ఇంటర్వ్యూ నిర్వహిస్తారా! అనే అంశంపై సందిగ్ధం నెలకొంది. ఏది ఏమైనా వచ్చే వారంలో నూతన డైరెక్టర్ లేదా నూతన డైరెక్టరులా నియామకం ప్రక్రియ పూర్తి అయ్యే అవకాశం ఉంది.

## 20న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**




సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి.అశోక్ అన్నారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ ముద్రించిన కరపత్రం విడుదల చేశారు. మంథని డివిజన్ కార్యదర్శి బి. అశోక్ మాట్లాడుతూ..మోసపూరిత వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఈ నెల 20న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వేలాది మందితో హైదరాబాద్ నగరంలో మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టిందని,ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు రామగిరి మధునమ్మ, కాజీపేట రాజేశ్వరి, ఇరుగురాళ్ల లింగయ్య, గుడిసెల స్వామి, ఎస్ నాగరాజు, అక్కపాక రాయమల్లు, ఈ.ప్రకాష్, పెద్ద లింగయ్య, లక్ష్మి, రజిత, రాణి పాల్గొన్నారు.

## బిల్డింగ్ మేస్త్రీలకు గుర్తింపు కార్డులు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి ప్రాంతంలో పనిచేస్తున్న స్థానిక బిల్డింగ్ వర్కర్లు, మేస్త్రీలు, భవన నిర్మాణ గుత్తేదారులకు గుర్తింపు కార్డులు అందజేయనున్నట్లు భవన నిర్మాణ రంగ కార్మిక అసోసియేషన్ నాయకులు తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి వచ్చి పని చేస్తున్న బిల్డింగ్ వర్కర్లు, భవన నిర్మాణ గుత్తేదారులు పనులు మధ్యలో నిలిపి గృహనిర్మాణ దారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని, ఆలాంటి వారికి ఇండ్లు నిర్మించుకునే వారు పనులు ఇవ్వొద్దని కోరారు. స్థానికంగా ఉండే భవన నిర్మాణ రంగ కార్మికులు, మెస్త్రీలు, గుత్తేదారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసి మార్చి 1 న సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. స్థానికంగా ఉండే వారు భవన నిర్మాణ రంగంలోని ఆయా విభాగాల్లో పనిచేసే వారు గుర్తింపు కార్డులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు సయ్యద్ మస్రత్, తాండ్ర సదానందం, పెయింటర్స్, మార్బుల్, ప్లంబర్ ఎలక్ట్రీషియన్ అధ్యక్షులు పీర్ సయీద్ భాయి, కల్లెపల్లి రవి, మాచర్ల రమేష్, నర్సన్న, సమద్, మేస్త్రీ సంఘం నాయకులు చల్లా లక్ష్మన్, కొండ సుధాకర్, కురిమిల్ల సతీష్, పల్లెర్ల సదానందం, సెంట్రింగ్ నాయకులు క్యాదాసి శ్రీనివాస్, కుక్క మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీ విధానాన్ని రద్దు చేయాలి


**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ భూపాలపల్లి సివిల్ డిపార్ట్మెంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీ విధానాన్ని రద్దు చేయాలని జిఎం రాజేశ్వర్ రెడ్డి కి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న వినతిపత్రం అందజేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికులకు రావాల్సిన సీఎం పీఎఫ్ చిట్టీలు ఇవ్వాలని, అదే విధంగా కాంట్రాక్టు కార్మికుడు ఒక్క రోజు పనికి రాకపోతే 720 రూపాయలు చేసిన వేతనం నుంచి రికవరీ చేయడానికి నిలుపుదల చేయాలని వినతిపత్రం లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఐఎఫ్టీయూ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర ఐఎఫ్టీయూ అధ్యక్షులు ఐ.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ సమ్మయ్యను సన్మానించిన ముస్లింలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కె. సమ్మయ్యను శనివారం ముస్లింలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జామీ మసీద్, ఈద్గా మేనేజ్ మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి. ముజాహిద్ హుస్సేన్ ఈద్గా కబ్రిస్తాన్ తదితర ప్రాంతాల సమస్యలను కమిషనర్ వివరించారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ రఫీక్, ఉపాధ్యక్షులు మహమ్మద్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య, వీణవంక**

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం వీణవంక మండలం చల్లూరు గ్రామంలో పోలీసులు విలేజ్ పెట్రోలింగ్ చేస్తుండగా నాగేంద్ర వైన్ షాప్ ముందు ట్రాక్టర్ గల ఇసుక లోడుతో ఎదురైంది. డ్రైవర్/ఓనర్ దగ్గర ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ఆ ట్రాక్టర్ డ్రైవర్/ఓనర్ మామిడి మొండయ్యను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్**



ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను శనివారం హుజురాబాద్ జూనియర్ కళాశాలలో జిల్లా డిఐఈఓ జగన్ మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయ రావు, మదన్ మోహన్ రావు, స్టేట్ గౌరవ అధ్యక్షులు పి. ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్య క్షులు హర్షం జనార్ధన్, జిల్లా ప్రెసిడెంట్ రాజమౌళి, పెద్దపెల్లి జిల్లా అధ్య క్షులు కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా పి.ప్రసాద్,కె. సుగుణలు ఎన్నికయ్యారు.

# అంబరాన్నంటిన 'అద్వితోత్సవ్-25' సంబరాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్థానిక భగత్ నగర్ అద్విత ఇంటర్నేషనల్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా జరిగాయి. విద్యార్థులు అద్వితీయ నృత్య ప్రదర్శనలతో కార్యక్రమాన్ని ఆద్యంతం హెూరెత్తించారు. చిన్నారులు ప్రత్యేక నృత్య వేషధారణలతో అద్భుతంగా నృత్యాలు ప్రదర్శించి అతిథులను, తల్లిదండ్రులను అబ్బురపరిచారు. వేడుకలకు విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ డి రామయ్య (బిట్స్,సి ఎస్ ఐ ఆర్ మాజీ డైరెక్టర్), ఇతర ముఖ్య అతిథులు, విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య సౌగాని, అద్విత పాఠశాల డైరెక్టర్ అనుదీప్ సౌగానిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం అద్విత ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ అనుదీప్ పాఠశాల వార్షిక నివేదికను ప్రజెంట్ చేశారు. జిల్లాలోనే ప్రథమంగా అంతర్జాతీయ కేంబ్రిడ్జ్ ఆమోదిత గుర్తింపు రావడం చాలా సంతోషంగా ఉందని, అంతేగాక చిన్నారులకు అదే స్థాయిలో చక్కని విద్యా ప్రణాళికతో ప్రయోగపూర్వక అనుభవాలు, చక్కని కమ్యూనికేషన్స్ స్కిల్స్, నైతిక విలువలు మరియు శారీరక శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. అనతి కాలంలోనే పాఠశాల అంతర్జాతీయ ప్రమాణాలను చేరుకునేందుకు సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ డి రామయ్య మాట్లాడుతూ జీవితంలో విద్యార్థి దశ ఎంతో ఉత్తమమైనదని, దేశాభివృద్ధిలో విద్యార్థులు, యువత ఎంతో కీలక కీలకమని, శాస్త్ర సాంకేతిక రంగాలలో, వివిధ రకాల వ్యాధులకు ఎన్నో ఆవిష్కరణలు జరగాలని ,ప్రపంచ దేశాలతో భారత్ అని రంగాలలో పోటీపడేలా ఉండాలంటే ఇలాంటి అంతర్జాతీయ కరికులం చిన్నారులకు ఎంతో అవసరమని అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనందిస్తున్న వివేకానంద విద్యానికేతన్ చైర్మన్ మరియు,అద్విత పాఠశాల డైరెక్టర్ లను సహకారం అందిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం వివేకానంద విద్యానికేతన్ చైర్మన్ కొమురయ్య సౌగాని మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధిలో గ్రాండ్ పేరెంట్స్, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని విద్యార్థుల సమగ్రాభివృద్ధిలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అద్విత పాఠశాల ద్వారా అందిస్తుండడం, సమాజాభివృద్ధిలో భాగస్వాములుగా అవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ రఘు రామన్,డాక్టర్ గండ్ర లక్ష్మణరావు, గాజుల రవీందర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో చక్కని అంతర్జాతీయ నైపుణ్యాలతో పాఠశాల విద్యను అందించటం, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతా మాధురి, వివేకానంద విద్యానికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ పాలనకు ఢిల్లీ విజయమే నిదర్శనం

**- అవినీతి ప్రభుత్వాన్ని ఊడ్చిపడేసిన ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు**
**- మాడిశెట్టి సంతోష్ కుమార్ కరీంనగర్ బిజెపి మండల అధ్యక్షుడు**

**సూర్య కొత్తపల్లి**



ఢిల్లీలో అవినీతి ప్రభుత్వాన్ని పడగొట్టి ఢిల్లీ విజయ దంకా మోహించిన సందర్భంగా కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు మాడిశెట్టి సంతోష్ కుమార్ గారి ఆధ్వర్యంలో నగునూరు గ్రామంలోని ప్రతిభ మెడికల్ కాలేజీ నగునూరు రోడ్డు వద్ద ముందు టపాసులు పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాడిశెట్టి సంతోష్ కుమార్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి పరిపాలనలో దేశం మొత్తము ఏ రాష్ట్రంలో ఎన్నికలు వచ్చిన గానీ బిజెపి ప్రభుత్వానికి యావత్ దేశ ప్రజలు అన్ని వర్గాల ప్రజలు బడుగు బలహీన వర్గాల మధ్యతరగతి ఉన్నత వర్గాలు కర్షకులు శ్రామికులు యువత యావత్ దేశం బిజెపి పార్టీ ప్రభుత్వానికి మద్దతుగా నిలబడుతున్నది. దీనికి ఏకైక కారణం బిజెపి పార్టీ ప్రభుత్వాలు అవినీతి లేకుండా అంత్యోదయ మూల సిద్ధాంతం ఆధారంగా చిట్టచివరి పేదవారికి భారతదేశ ప్రభుత్వ ఫలాలు అందించాలని లక్ష్యంతో పనిచేస్తున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అదేవిధంగా దేశ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఈ విజయం అమిత సంతోషాన్ని ఇస్తుంది. భారతదేశంలో ఇప్పుడు బిజెపి హవా నడుస్తున్నది. ప్రతిపక్షాలు ఇప్పుడైనా బిజెపి పార్టీని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని సనాతన ధర్మాన్ని ద్వేషించడం మానాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

**- కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్య రంగానికి పెద్దపీట వేస్తుంది**
**- కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెడతనపల్లి చంద్రమౌళి**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో సయ్యద్ మోమిన్ అనే వ్యక్తికి రూ.25 వేల సీఎం సహాయ నిధి చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెడతనపల్లి చంద్రమౌళి అధ్వర్యంలో శనివారం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు పెడతనపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షులు బొంగు తిరుపతి యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రవీందర్, మండల కో ఆర్డినేటర్ శ్రీనివాస్, మండల నాయకులు జోగుల కాంతయ్య పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం

**సూర్య బోయినపల్లి**

మండలం కోరంలోని శ్రీ వేంక టేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం గ్రామంలో నిర్వహించే శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఉత్సవం సందర్భంగా శనివారం మాజీ ఎమ్మెల్సీ చెన్నడి సుధాక రావు, కోరేం సింగల్ విండో చైర్మన్ తీపిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ మమత సుజన్ రెడ్డి,నిర్వాహకులు కొమ్ముల ఆనందరెడ్డి, బిజెపి నాయకుడు క్యాతం తిరుపతి రెడ్డి, సింగిల్ విండో డైరక్టర్స్ పులి హన్మాండ్లు,డి. వెంకటరెడ్డి, స్వామి రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య బోయినపల్లి**

మండలంలోని అనంతపల్లి గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టుకున్న పోలీసులు.

## ఆత్మ రక్షణ,సామాజిక సేవా కోసం అవగాహన సదస్సు

**సూర్య రాయికల్**

ఆత్మ రక్షణ,సామాజిక సేవా కోసం అవగాహన కలిగి ఉండాలని రాయికల్ తహసిల్దార్ ఎం ఏ ఖయ్యూమ్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఎన్.డి.ఆర్.ఫ్ 10 వ బెటాలియన్ ఆధ్వర్యం లో మండలం లోని ఇటిక్యాల గ్రామంలో గల గడి ప్రాంగణంలో ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఆపద సమయంలో సాటి మనిషిని రక్షించడానికి తీసుకోవాల్సిన చర్యలు,గుండె జబ్బులు వచ్చినప్పుడు చేయాల్సిన సి.పి.ఆర్.ప్రక్రియ గూర్చి బెటాలియన్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ ఎం ఏ ఖయ్యూమ్,టీం కమాండర్ ముకేశ్ కుమార్,ఏ ఎస్సై దేవేందర్, ఆర్.ఐ లు పద్మయ్య, దేవదాస్, గ్రామ పెద్దలు, ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో బిజెపి శ్రేణులు సంబరాలు

**సూర్య మల్యాల**

ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి ఘనవిజయం సాధించడంతో మండల కేంద్రం అంగడి బజార్‌లో శనివారం బిజెపి నాయకులు టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారుఈసందర్భంగా వారుమాట్లాడుతూ ఈ దేశంలో ఎన్నికలు ఎక్కడ జరిగిన మోడీ నాయకత్వంలో బిజేపీ జెండా ఎగురుతుంది భారత్‌నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకీ తీస్కుని వెళ్తున్న. ప్రధాని మోడీకీ ఈ దేశ ప్రజలు వెన్నంటి ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేష్ ఓ బి సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, మాజీ ఎంపిటిసి సంఘని రవి, పిల్లి రాజశేఖర్, రాచర్ల రాములు, జవాజి రాజ్ కుమార్, పంబాల గంగాధర్, మారెల్లి నాగరాజ్, కటకం హర్షవర్ధన్, కందుల వినోద్, భూసారపు మౌనిక్, పులి అనిల్, అనంతరెడ్డి, ఆగంతపు నరేష్, పంబాల రాజు, చింతకుంట భరత్, కంచర్ల నరసయ్య, కంచర్ల రాజు, బిజెపి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ జేఏసి - 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలోని ముదిరాజ్ పెద్దమ్మ తల్లి దేవాలయంలో జరిగిన ముదిరాజుల సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ జేఏసి క్యాలెండర్ ను కరీంనగర్ జిల్లా ముదిరాజ్ జేఏసి చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణలోని ముదిరాజుల ప్రధానమైన డిమాండ్ బిసి "డి" నుండి బిసి "ఏ" రిజర్వేషన్‌లోకి మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు కొలిపాక పోచలింగం, పూదరి రాజయ్య, రాయణవేణి చంద్రయ్య, రాయణవేణి సమ్మయ్య, రాయణవేణి కనకయ్య, పూదరి సదయ్య, పూదరి కుమార్, రాయణవేణి కుమార్, రాయణవేణి సాగర్‌లు పాల్గొన్నారు.

## శిలాఫలకాలకు ముసుగు

**సూర్య చందుర్తి**



ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రాజకీయ పార్టీల నాయకుల ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్లు, గోడ మీద రాతలు వంటివి ఉండకూడదు. దీంతో అధికారులు శనివారం మండల పరిషత్ కార్యాలయం ప్రహరీ గోడకు ఉన్నటువంటి శిలాఫలకాలకు ముసుగు వేశారు. ప్రచార ప్రకటనలకు సంబంధించిన పోస్టర్లను ప్రభుత్వ కార్యాలయాల్లో మంత్రులు, ముఖ్యమంత్రి చిత్రపటాలకు ముసుగు వేశారు. ప్రకటనలు తొలగించే పనిలో సిబ్బంది తలమునకలయ్యారు.

## డంపింగ్ యార్డ్ రహిత పట్టణంగా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలి

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణాన్ని డంపింగ్ యార్డ్ రహిత పట్టణంగా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని వరంగల్ రీజినల్ డైరెక్టర్ కమ్ అప్పిలేట్ కమిషనర్ షాహిద్ మసూద్, వరంగల్ రీజియన్‌కి సంబంధించిన ఎస్ ఈ శ్రీనివాస రావులు అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కు సంబంధించిన డంపింగ్ యార్డులో జరుగుతున్న బయో మైనింగ్ ప్రక్రియ విధానాన్ని వారు పరిశీలించారు. బయోమైనింగ్ జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి దానికి సంబంధించిన సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఏఈ లక్ష్మీ,ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రైవేట్ టీచర్ పై పోక్సో కేసు

**సూర్య జగిత్యాల**

మైనర్ విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఓ ప్రైవేట్ టీచర్ పై బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం పోక్సో కేసు నమోదు చేసినట్లు జగిత్యాల రూరల్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల రూరల్ పరిధిలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో ఆరవ తరగతి చదువుతున్న స్టూడెంట్ పట్ల టీచర్ అసభ్యకరంగా ప్రవర్తించాడు. విషయం స్టూడెంట్ పేరెంట్స్ కి తెలపడంతో బాలిక తల్లి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. తల్లి ఫిర్యాదు మేరకు టీచర్ పై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్సై సధాకర్ తెలిపారు.

## బ్రహ్మోత్సవాల్లో నటరాజ నృత్య నాట్య మండలి చిన్నారులు నృత్య ప్రదర్శన

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్‌లోని వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సుబాన్ మాస్టర్ నటరాజ నృత్య నాట్య మండలిలోని చిన్నారులు నృత్య ప్రదర్శన చేయడం జరిగింది. ఈ అవకాశం ఇచ్చిన దేవాలయం వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో అంబరాన్నంటిన

## "సాధనాస్ రెమినిసెన్స్-2కె25" విద్యార్థుల వీడ్కోలు సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**

స్థానిక కరీంనగర్ లోని జ్యోతి నగర్ లో సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పదవతరగతి విద్యార్థుల వీడ్కోలుకార్యక్రమము "సాధనాస్ రెమినిసెన్స్-2%ఎ%25"(జ్ఞాపకాలు)పేరుతో నిర్వహించారు. సాధన స్కూల్ ఛైర్మన్ %జు%. శ్రీనివాస్ రావు, ముఖ్య అతిథిగా విచ్చేసిన కిమ్స్ విద్యా సంస్థల చైర్మన్ రవీందర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తు కిమ్స్ విద్యాసంస్థల చైర్మన్ రవీందర్రావు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. భవిష్యతలో ఆనేక సవాళ్లను ఎదుర్కొంటూ సమాజంలో ప్రత్యేక స్థానం ఎలా ఏర్పరుచు కోవాలో



తెలిపారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలి.చదువుతోనే జీవితానికి సార్ధకత ఏర్పడుతుంది. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలి. పాఠశాల చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కడు పేదరికంలో వున్న వ్యక్తులను కూడా సమాజంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దే శక్తి ఒక్క చదువుకే ఉందని తెలుపుతూ ఎక్కడో చిన్న గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన %ఖాజీ%.అబ్దుల్ కలాం కష్టపడి చదువుకొని "మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా " గాను మరియు రాష్ట్రపతిగా ఎదిగారని తెలిపారు. సాధన విద్య సంస్థలో విద్యను అభ్యసించిన విద్యార్థులు నైతిక విలువలను, స్వీయక్రమశిక్షణ, నియంత్రణ ఏర్పరుచుకుచ్చారు అని అన్నారు. సాధన స్కూల్లో విద్యానభ్యసించి ఉన్నత విద్యాభ్యాస నిమిత్తము పాఠశాలను వదిలి వెళు తున్నదుకు వారి జ్ఞాపకాలను, మధురానుభవాలను నెమరు వేసుకుంటూ ఒకింత బాధ పడ్డారు . అత్యుత్తమ ప్రతిభ గల ఉపాధ్యాయ బృందం భోదనతో విషయ పరిజ్ఞానము, నైతకవిలువలు అలవర్చుకొని వారిని ఆదర్శంగా తీసుకుంటు జీవితంలో మరో ఆడుగు ముందుకు వేసి,



రాబోయే %గాజ% బోర్డు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యాసంస్థకు,వారి తల్లిదండులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ వీడ్కోలు కార్యక్రమము ఆధ్యాంతము అనందభరితంగా, ఉల్లాసంగా మరియు ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే ఉత్సాహాన్ని గొలిపే పలు రకాల పాటలపై చేసిన నృత్య ప్రదర్శనలు, పాటలు పేక్షకులను ఉర్రుతలూగించాయి. పదవ తరగతి విద్యార్థులచే చేయబడిన ఫ్యాషన్ షో అందరినీ ఆకట్టుకుంది జానపద, రాక్, శాస్త్రీయ నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక శోభ చేకూర్చాయి.ఈ కార్యక్రమములో సాధన స్కూల్ చైర్మన్ %జు%. శ్రీనివాస్ రావు , హైస్కూల్ ప్రిన్సి పాల్ కుమారస్వామి,%ఎవీ =%. ధనలక్ష్మి, %రాజు +%. నరేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఢిల్లీలో బిజెపి ఘన విజయం మండలంలో సంబరాలు

**సూర్య - కథలాపూర్**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో శనివారం వెలువడ్డ ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంతో మండల బిజెపి పార్టీ ఆద్వర్యంలో సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్ రెడ్డి, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మల్యాల మారుతి లు మాట్లాడుతూ అవినీతి కేజ్రీవాల్ ఆప్ పార్టీ కి డిల్లీ ప్రజలు బుద్ధి చెప్పారని, మోడీ డబుల్ ఇంజన్ సర్కార్ కు పట్టం కట్టారని అన్నారు.ఈ విజయోత్సవం ను పురస్కరించుకొని మండల కేంద్రంలోని కోరుట్ల - వేములవాడ రహదారి పై పాటాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు నరెడ్ల రవి, అల్లూరి భాపురెడ్డి, కాషోజీ ప్రతాప్, గడ్డం జీవన్ రెడ్డి, పిడుగు ఆనంద రెడ్డి, కథలపురం మహేష్, బద్రి సత్యం, గాంధారి శ్రీనివాస్, గ%శీ%డిక లింగం తదితరులు ఉన్నారు.

## ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

**సూర్య -కోరుట్ల**



ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని కోరుట్ల సీఐ సురేష్ బాబు అన్నారు. శనివారం కోరుట్ల పోలీస్ స్టేషన్ లో మసీదుల యొక్క ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ అందరు కూడా విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల ఎస్సైలు శ్రీకాంత్, రామచంద్రం,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బుడగ జంగాలకు ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటించాలి

**- సిరిపాటి వేణు**

**సూర్య, హుజురాబాద**



సమాజంలో పూర్తి వెనుకబడిన వర్గాలైన బేడ బుడగ జంగం కులాలకు ఎస్సీ కార్పొరేషన్ తో సంబంధం లేకుండా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బేడా బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు అన్నారు. శనివారం అయిన మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్లకు సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ కి ధన్యవాదాలనీ అన్నారు. ఎస్సీ కులస్తులను మూడు గ్రూపులుగా ప్రభుత్వం విభజించిందని, మొదటి గ్రూపులో సంచార జాతులకు ఒక శాతం రిజర్వేషన్ కల్పించడం సంతోషదాయకమన్నారు. కాగా మొదటి గ్రూపులోని ఓ రెండు కులాలు బాగా అభివృద్ధి చెందాయని వాటిని తొలగించాలని, దాసరి, హెూలియా దాసరి కులాలను చేర్చాలని అన్నారు. గత అసెంబ్లీ ఎలక్షన్ ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారనీ, అధికారంలోకి వచ్చిన తర్వాత 37 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి చైర్మన్లు కూడా నియమించారన్నారు. వెంటనే ఉపకులాల కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేసి ఆర్థికంగా, విద్య పరంగా, ఉద్యోగపరంగా, ఉపాధిపరంగా, రాజకీయంగా అన్ని రంగాలలో వెనుకబడిపోయిన %ఖ% కేటగిరి లో ఉన్న 13 కులాల్లో మేజర్ కులమైన బేడ బుడగ జంగాలకు చైర్మన్ పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ప్రభుత్వ పథకాల పంపిణీలో తమకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు లేనిపక్షంలో నిరసన ప్రదర్శనలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పస్తం అంజనేయులు రాష్ట్ర కోశాధికారి డొక్కా రాజేష్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వానరాశి గిరి వెంకటి, రాష్ట్ర నాయకులు చింతల అంజి, కార్యవర్గ సభ్యులు పస్తం రమేష్, పురాణం రమేష్, ఊపిది రమేష్, కళ్లెం చిన్న గంగారం, కళ్లెం రాజారాం, కళ్లెం మహేందర్, మౌటం తిరుపతి, కళ్లెం శ్రీనివాస్, సిరిగిరి రాజయ్య, భూపతి రాజు, నూనె మల్లయ్య, ఉరా కుమార్, ఊర అనిల్ గంధం మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఇంటర్ విద్యాధికారి జి.జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో %ణజుజ% మెంబర్లు ఆంజనేయరావు, మధుమోహన్ రావు, ఎస్సీ ఎస్టీ స్టేట్ గౌరవ అధ్యక్షులు పి.ప్రసాద్, స్టేట్ ఉపాధ్యక్షులు హర్షం. జనార్ధన్ కరీంనగర్ జిల్లా ప్రెసిడెంట్ రాజమౌళి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ణాకర్, కరీంనగర్ జిల్లా లేడీస్ సెక్రెటరీ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన తప్పుల తడక

**- రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకనే మున్నూరు కాపులను తప్పుడు లెక్కలు ప్రకటించారు.**

**తిరిగి సర్వే నిర్వహించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలుచేస్తాం**

**- కొండ దేవయ్య మున్నూరుకాపు రాష్ట్ర అధ్యక్షులు.**

**- చల్ల హరిశంకర్, మున్నూరుకాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కులగణన పూర్తిగా తప్పుల తడక అని మున్నూరు కాపు సంఘం కొండ దేవయ్య పెర్కొన్నారు. శనివారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కాపులున్నప్పటికి ఇప్పుడు కేవలం 13 లక్షల 60వేలు మాత్రమే ఉన్నట్లుగా చూపించడం సరికాదన్నారు. 2014లో చేసిన సర్వేలో 28లక్షల మున్నూరు కాపులున్నట్లు సర్వేలు వెల్లంచడగా ఇప్పుడు తప్పుడు లెక్కలు చూపిస్తు ప్రభుత్వం తన పబ్బం గడుపుకోవాలని చూస్తుందని ఆయన ఆరోపించారు. చల్లా హరిశంకర్ మాట్లాడుతూ సమగ్ర సర్వే సరిగ్గా నిర్వహించలేదని, బీసీ కుల గణన పూర్తిగా తప్పని ప్రస్తుత సర్వేలో 15లక్షల మందిని తగ్గించి చూపించారని ఆయన ఆరోపించారు. బీసీలు రాజకీయంగా ఎదుగుతున్నరనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల వివక్ష చూపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. సర్వే తిరిగి చేయాలని, లేని పక్షంలో ఇందిరా పార్కు వద్ద భారీ ఎత్తున ధర్నా చేస్తామని ఆయన హెచ్చారించారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, రాష్ట్ర మున్నూరు కాపు యూత్ ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం నాయకులు ఆవుల శ్రీనివాస్, మ్యాడం శివకాంత్, మహేష్, శ్రవణ్ పాల్గొన్నారు.



## డిల్లీలో బీజేపీ గెలుపు పట్ల నాయకుల సంబరాలు

**సూర్య,రాయికల్**

భారతదేశ రాజధాని ఢిల్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ,మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద స్వీట్లను పంచి వేడుకలు నిర్వహించారు.అనంతరం పాత బస్టాండ్ వద్ద బాణాసంచా పేల్చి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు చూసి అక్కడి ప్రజలు అధికారం కట్టబెట్టారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల ప్రధాన కార్యదర్శి తాజా మాజీ ఎంపిటిసి ఆకుల మహేష్,రాయికల్ పట్టణ ప్రధాన కార్యదర్శి బోడుగం శ్రీకాంత్ రెడ్డి,సీనియర్ నాయకులు మచ్చ నారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుమ మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు తోగిటి లక్ష్మీనారాయణ,ఉపాధ్యక్షుడు కునారపు భూమేష్,కడార్ల శ్రీనివాస్,దళిత మోర్చా అధ్యక్షుడు బన్న సంజీవ్,కార్యదర్శి సామల సతీష్,యువ మోర్చా ప్రధాన కార్యదర్శి బండారి సాయిరాజ్ ,కురుమ ప్రేమ్ రెడ్డి,బూత్ అధ్యక్షులు నరేందర్,కంటే భూమేష్,దాసరి రాజు,రవి కిరణ్, నాగరాజు,ఐటీ సెల్ కన్వీనర్ కిషోర్, చందా రమేష్,అల్లే నరసయ్య,తోకల శంకర్, కల్లెడ హరీష్,రాస మల్ల రాజు,ఆర్మూరు నరేందర్,ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ వెంకటాద్రి,గంట సుధాకర్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బిజెపి గెలుపు...

## కోనరావుపేట మండల కేంద్రంలో సంబరాలు

**సూర్య కోనరావుపేట**



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపొందడంతో కోనరావుపేట మండల కేంద్రంలో శనివారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి, స్థానికులకు స్వీట్స్ పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలో గత పదేళ్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఢిల్లీ ప్రజలు బిజెపిని ఆదరించి పట్టం కట్టారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు చింతల పర్శరాములు, బోయిని నర్సయ్య, విఠల్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ..

**.సూర్య బోయినపల్లి..**

మండలం నిలోజీపల్లి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు కూస రవి తండ్రి రామస్వామి మృతి చెందగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కుస రవీందర్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ జిల్లా ,మండల నాయకులు తదితరులు ఉన్నారు.



# రోడ్డు అధ్వానం.. ప్రయాణం నరకం...!

**- పూర్తి గుంతలతో ఏర్పడ్డ కొత్తపల్లి బీటీ రోడ్డు.. - అడుగడుగున గుంతలు వాహనదారులకు తప్పని తిప్పలు..**

**- డబల్ రోడ్డుకు మోక్షం ఎప్పుడో...!**

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం కొత్తపల్లి రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రజలు ప్రయాణికులు నరకం చూస్తున్నారు. ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా శిథిలం అవడంతో ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. రోడ్డుపై వెళ్లాలంటే ప్రయాణికులు జంకుతున్నారు.



రహదారి ధ్వంసమై గోతులమయం కావడంతో వాహనదారులు ప్రమాదా లకు గురై ఆస్పత్రుల పాలవుతున్నారు. రోడ్డు పొడవునా గుంతలు ఏర్పడి అధ్వానంగా తయారైన అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించు కోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తపల్లి ఎల్లమ్మ నుండి శిలాజి నగర వరకు దాదాపు నాలుగు కిలోమీటర్ల మేర రోడ్డు వెడల్పు చేయాలని గతంలో పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. యువకులు ధర్నాలు నిరసనలు దీక్షలు పాదయాత్రలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. డబల్ రోడ్డు మంజూ రు చేయాలని ఇటీవల కొత్తపల్లి గ్రామస్తులు కొత్తపల్లి నుండి మండల తహసిల్దార్ కార్యాలయం వరకు దాదాపు పది కిలోమీటర్ల మేర పాదయాత్ర కూడా చేశారు. కొత్తపల్లి మీదుగా



ఇటు కామారెడ్డి అటు దుబ్బాక ప్రతినిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు కొనసాగుతుంటాయి. ఏళ్ల తరబడి శిథిలావస్థలో ఉన్నప్పటికీ పాలకులు అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డబల్ రోడ్డు కు నిధులు మంజూరు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### నిధులు మంజూరు చేయాలి



మా గ్రామంలోని బిటి రోడ్డు పూర్తిగా శిథిలమై ఏళ్ల నుండి అధ్వానంగా గుంతల మయంగా తయార యింది. ప్రతినిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పోవాల్సి వస్తుంది. అధికారులు స్పందించి డబల్ రోడ్డుకు నిదులు మంజూరు చేయాలి.

**- బీనమైన శ్రావణ్ యాదవ్ , కొత్తపల్లి**

### డబల్ రోడ్డు లేక ప్రమాదాలు..



మా కొత్తపల్లి గ్రామంలో డబల్ రోడ్డు లేక ప్రతి నిత్యం వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా కొత్తపల్లి ప్రజలు డబల్ రోడ్డు కోసం ఎదురుచూస్తున్నారు. గ్రామస్తులమంతా కలిసి నిరసన కార్యక్రమాలు ధర్నాలు పాదయాత్రలు చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం స్పందించి నాలుగు కిలోమీటర్ల డబల్ రోడ్డును వేసి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి.

**- గొటే గణేష్, కొత్తపల్లి**

# నిబంధనల ప్రకారం నిర్మించాలి...

**- రైస్ మిల్ నిర్మాణంపై పలువురు రైతుల అభ్యంతరం.**

**- అనుమతులను పరిశీలించిన అధికారులు**

**- దుమ్ము రాకుండా షెడ్డు నిర్మాణానికి ఆదేశం**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం శివారులో రుద్ర శివ రైస్ మిల్ నిర్మాణంతో సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని రైతులు అను మానంతో అధికారులను ఆశ్రయించగా నిబంధన మేరకు మిల్లు నిర్మించాలని నిర్వాహకులకు అధికారులు శనివారం సూచించారు. మిల్లు నిర్మాణంతో ఉనుక,తౌడు, దుమ్ము చేరి తమ వ్యవసాయ పొలాలకు ఇబ్బంది అవుతుందని కొందరు రైతులు అధికారులను ఆశ్రయించారు. దీంతో డిఎస్ఓ వసంత లక్ష్మి తాసిల్దార్ రామ్ చందర్ శుక్రవారం రైస్ మిల్లు నిర్వాహకులను రైతులను పిలిచి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. పక్కనున్న పొలాల రైతులకు వాహనదారులకు ఇబ్బందులు లేకుండా షెడ్డు నిర్మాణం చేయాలని అధికారులు సూచించారు. ఈ మేరకు పాత రైస్ మిల్ నుండి వచ్చే దుమ్ము వెనుక తౌడు రాకుండా షెడ్డు నిర్మాణం చేయాలని ఆదేశించిన నేపథ్యంలో శనివారం గ్రామపంచాయతీ అధికారులు అందుకు సంబంధించి హద్దులను నిర్ధారించారు.

# ట్రాఫిక్ నిబంధనలు మరియు రోడ్డు ప్రమాద నివారణల పట్ల విద్యార్థులచే అవగాహన కార్యక్రమం

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణం లోని జాన్సన్ గ్లోబల్ స్కూల్ విద్యాసంస్థల్లోని కోర ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం విద్యార్థులకు, ట్రాఫిక్ నియమ నిబంధనల పైన, రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల పైన పిల్లలచే ఒక చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాలల చైర్మన్ ఊట్కూరు మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల మైదానం ఆవరణలో.. గ్రీన్ మ్యాట్ పరిచి.. బ్లాక్ కలర్ తో రోడ్డు నిర్మాణం చేపట్టారు. దానిపైన రోడ్డు పైన ఉండేటు వంటి జిబ్రా లైన్స్.. మరియు సూచిక బోర్డులను, ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటు చేశారు. ఆ రోడ్డుపైన పిల్లలు బ్యాటరీ వాహనాలను నడిపారు. అదేవిధంగా సైకిల్లను నడిపించారు, పాదా చారులు ఏ విధంగా రోడ్డును దాటాలో చక్కగా కళ్లకు కట్టినట్టు చూపించారు. అదేవిధంగా విద్యార్థులపై ట్రాఫిక్ పోలీసు ను ఏర్పాటు చేసి.. వాహనదారులను పాదాచారుల ప్రయాణం సులువుగా కొనసాగేందుకు పలు సూచనలు చేస్తూ.. వారి విధులను కళ్లకు కట్టినట్టు చూపించారు. అదేవిధంగా ప్రస్తుతం కాలంలో రోడ్డుపైన ఏదైనా ప్రమాదం జరిగితే త్వరగా స్పందించి ప్రమాదం జరిగిన క్షతగాత్రులను రక్షించే విధంగా కృషి చేయకుండా రోడ్డుపైన నిలబడి ఫోన్లతో వీడియోలు ఫోటోలు తీసే విధానాన్ని అరికట్టేందుకు. చిన్నారులు చేసిన ప్రయత్నం చూపరుల్లో కన్నీటిని తెప్పించింది. ఈ కార్యక్రమంలో జాన్సన్ గ్లోబల్ విద్యాసంస్థల చైర్మన్ ఊట్కూరు మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, రామ్ రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,పిల్లల తల్లిదండ్రులు, బోధేనతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆడ పిల్లలు చదువు తో పాటు ఉద్యోగాల్లో రాణించాలి

**- బేటి పడావో భేటీ బచావో దశాబ్ది ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి:**

ఆడపిల్లలు చదువుతోపాటు ఉద్యోగాల్లో రాణించేందుకు కేంద్ర ప్రభుత్వం పది సంవత్సరాల క్రితం భేటీ పడావో బేటి బచావో కార్యక్రమం ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్అన్నారు. శనివారం పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భేటీ పడావో భేటీ బచావో అని కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాల




క్రితం ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఆడ పిల్లలు చదువు తో పాటు ఉద్యోగాల్లో గాని చాలా ముందుకు రావడం జరిగిందని సందర్భంగా ఇటువంటి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం జరిగిందని. అలాగే చదువు పాటు క్రీడ రంగాలలో మంచి అవకాశాలు ఉన్నాయి అన్నారు. దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన పీవీ సింధు, సైనా నెహ్వాల్,నిఖత జరీన్, అయిన దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారని అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని చదువు పాటు క్రీడలతో ఆరోగ్యంగా ఫిట్నెస్ గా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి నరేష్, ఆర్డీవో మధు సూదన్, జిల్లా విద్యాధికారి రామ్, ఎమ్మార్వో సంబంధిత అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తుల కొంగు బంగారం... భక్త మార్కండేయ దేవాలయం

**- నేటి నుంచి ఐదు రోజులు బ్రహ్మోత్సవాలు**



**సూర్య, జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని నడి బొడ్డున ఉన్న శ్రీ భక్త మార్కండేయ దేవాలయం భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతోంది. సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఆ ఆలయం జిల్లా కేంద్రంలో దివ్య క్షేత్రంగా వెలుగుతుంది. 49వ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని పద్మశాలి సేవా సంఘం, ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. కాగా శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శ్రీ గాయత్రి మాత, శ్రీ



భక్త మార్కండేయుడు, శ్రీ సీతారామాంజనేయ స్వామి, శ్రీ దత్తాత్రేయుడు, శ్రీ గణపతి స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి, కొలువై ఉన్నారు. నిత్యం భక్తులు ఈ ఆలయానికి వస్తూ పూజలు నిర్వహిస్తూ మొక్కులు చెల్లించుకోవడంతో ఆలయం కిటకిటలాడుతూ ఉంటుంది. అయితే ఆదివారం 09 ఫిబ్రవరి 2025 నుంచి ఈ నెల 13వ తేదీ వరకు ఆలయంలో ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా వేడుకలను వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసారు. మొదటి రోజు ఆదివారం రోజున ఉదయం 9.00 ని॥కు గణపతి, గౌరీ పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, కంకణధారణ, ఋత్విక్ వర్ణనం, నవగ్రహ చతుషష్టి యోగిని, వాస్తుక్షేత్రపాలక, లింగతోభద్ర దేవతల స్థాపన, సాయంత్రం నుండి ధ్వజారోహణం, అంకురారోపణ, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణతో ప్రారంభమై సోమవారం ఉ"9:00ని"లకు స్థాపిత దేవతారాధన, అగ్ని ప్రతిష్ఠ, గణపతి హవనం, తీర్థప్రసాద వితరణ, మంగళవారం ఉ" 8:00 లకు స్థాపిత దేవతల పూజ, వేదమాత గాయత్రీ మాతకు పంచామృత అభిషేకం, స్థాపిత దేవత హవనం, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం సామూహిక లలిత సహస్రనామ పారాయణం, డోలోత్సవం, వేద సదస్సు, మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, బుదవారం ఉ" 8:00 లకు స్థాపిత దేవతలకు రుద్రాభిషేకం, రుద్ర హవనం, మన్యుసూక్త పారాయణం, పంచసుక్త హవనం, వసంతోత్సవం, మంగళహారతి, మంతపుష్పం, తీర్థప్రసాద వితరణ, గురువారం ఉ" 8:00 లకు స్థాపిత దేవతల పూజ, హవనం, బలిహరణం, పూర్ణాహుతి, అన్నప్రసాద వితరణ, నాకబలి, ధ్వజారోహణం, కుంభోద్వాసన, దేవతాప్రొక్షణం, పల్లకి సేవ, ఏకంతసేవ, మహదాశిర్వచనం, ఆచార్య రుత్విక్ సన్మానం కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తుందని పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఐదు రోజుల పాటు వేడుకలు బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా దేవాలయంలో ప్రధాన అర్చకులు మేడిపెల్లి శ్రీనివాస్ శర్మ పాటు, శ్రీ తిగుళ్ల విష్ణు శర్మ, ఆంజనేయ శర్మ, ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల వేడుకలు నిర్వహించున్నారు.